
మనం
కడప | అన్నమయ్య



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కామనూరు రాధానగర్ ఆయన స్వగృహం నందు కలిసిన చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే ఎవీ థామస్ , చిత్రంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి






# పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకుపోవడమే లక్ష్యం


## రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట ఏప్రిల్ 19(మనం న్యూస్) పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకుపోవడమే లక్ష్యమని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు



అన్నారు. ఆదివారం రాజంపేట నియోజకవర్గం తాళ్లపాక గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధలపల్లె-రాచపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఉప సర్పంచ్ బాలరాజు సుమన్ రాజు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు ముందుగా గ్రామ పెద్దలను సన్మానించి, వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారుఅలాగే ఆయన సేవా కార్యక్రమాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు చూసి ఆకర్షితులైన పలువురు యువకులు, మహిళలు 120 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు.

ఈ కార్యక్రమంలో బలరామరాజు రేనాటి , మాజీ సర్పంచ్ ఉమ్మడి అయ్యవారమ్మ, బాలరాజు రంగరాజు, గిరిజర్ల వెంకట సుబ్బరాజు, రేనాటి నాగేంద్ర రాజు, రేనాటీ రాకేష్ రాజు, గిరి నరసరాజు, గూడూరు శ్రీనివాసరాజు, జవ్వాజి రవిశంకర్, రుద్రరాజు నాగేశ్వర రాజు, రవి రాజు, ఆళ్లగడ్డ రామ్మోహన్ రాజు, నల్లరాజు శివరాజు, బాలరాజు, కే అన్నమయ్య, శివకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# వైసీపీకి భారీ షాక్

ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో 90 కుటుంబాలు టీడీపీలో చేరిక

కొత్తపేట పంచాయతీ వేల్పులవారి పల్లి గ్రామంలో ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ కి జై కొట్టిన 90 కుటుంబాలు



రైల్వే కోడూరు, ఏప్రిల్ 19, మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట మండలం కొత్తపేట పంచాయతీ వేల్పులవారి పల్లి గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 90 కుటుంబాలు పసుపు తీర్థం పుచ్చుకొని తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. ముక్కా రూపానంద రెడ్డి వీరికి పసుపు కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొన్ని తరాలుగా వైసీపీని అనుసరిస్తూ వచ్చిన ఈ కుటుంబాలు, ఆ పార్టీ విధానాలపై అసంతృప్తితో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో టీడీపీలో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల నమ్మకం, విశ్వాసమే పార్టీకి బలం అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో చెర్ల లక్ష్మకరాయి (గ్రామపెద్ద), గూడూరు సుబ్బరాములు (మాజీ వైస్ ప్రెసిడెంట్), గూడూరు పెద్ద వెంకటేశ్వర రాజు, సామనూరు వెంకటేశ్వర రాజు, ఆర్లగడ్డ అన్నమయ్య, సమ్మెట్ల యానాది రాజు, సామనూరు రామచంద్ర రాజు, భూపతి శంకర్ రాజు, గలిచెర్ల వెంకటేశ్వర రాజు, గూడూరు చిన్న వెంకటేశ్వర రాజు, ఆకటి రాధాకృష్ణ, సమ్మెట సుబ్బరాజు, బాలరాజు సుబ్బరాములు, సామనూరు కృష్ణమరాజు, పండ్లపల్లి సుబ్బరాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ చేరికలతో నియోజకవర్గంలో టీడీపీ మరింత బలపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు.





# మఠం వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు











రాయచోటి ఏప్రిల్ 19(మనం న్యూస్) :రాయచోటి పట్టణం పాతరాయచోటిలోని శ్రీఆగస్తేశ్వర ఆలయం ప్రధాన అర్చకులు మఠం మంజునాథ స్వామి నూతన గృహప్రవేశ మహోత్సవంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఢ టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులతో ఈగృహం సుఖసంతో షాలు,ఆయురారోగ్యాలు,సమృద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్య కర్తలు,మఠంవారి కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజా క్షేత్రంలోకి రావాలని ప్రత్యేక పూజలు

శ్రీ భక్తాంజనేయ స్వామి కి 101 టెంకాయలు కొట్టిన జనసేన పార్టీ నాయకులు

శ్రీ భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు





రైల్వే కోడూరు, ఏప్రిల్ 19,మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు ఆదివారం జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్-1 జోగినేని మణి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం వర్యులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు నిన్న శనివారం జరిగిన శస్త్ర చికిత్స నేపథ్యంలో ఆయన పూర్తిగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి సంపూర్ణ ఆరోగ్యవంతుడై రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనసేన పార్టీ నాయకులతో కలిసి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం లో పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాల స్వీకరించిన అనంతరం శ్రీ భక్తాంజనేయ స్వామికి 101 టెంకాయలు కొట్టి ఆయన ఆరోగ్యవంతుడిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకు న్నారు. ఈ సందర్భంగా జోగినేని మణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా సురక్షితంగా రాజకీయాల పరంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు ముందుకు తీసుకెళ్తూ తన విధుల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ దూసుకెళు _న్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన పూర్తిగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజాక్షేత్రంలోకి వచ్చి పార్టీని రాష్ట్రాన్ని తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా శ్రీభక్తాంజనేయస్వామిని వేడుకుంటున్నా మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నల్లంశెట్టి యానాదయ్య, ముద్ద పోలు రామ సుబ్బయ్య, నార్జాల దాశరధి,గంధం శెట్టి దినకర బాబు, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, ఉత్తరాది శివకుమార్, అంకిశెట్టి మణి,మర్రి రెడ్డి ప్రసాద్, ఆనాల సునీల్, మద్దెల వెంకట సుబ్బయ్య, దాసరి వీరేంద్ర, నగిరిపాటి మహేష్,పగడాల శివకుమార్, ఠాగూర్ మణి, కొమ్మ మనోహర్, పల్లపు సుబ్బరాయుడు, జెట్టి హరీష్,మర్రి తిలక్ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అడవిలో ఆగని మంటలు

### రెండు రోజుల నుండి కాలుతున్న అడవులు

### నిర్లక్ష్యంగా అధికారులు

చిట్వేలి ఏప్రిల్ 19 మనంన్యూస్ ప్రతినిధి: మండలంలో ప్రభుత్వ అధికారులు తమ విధులు పట్ల నిజాయితీగా నిక్కచ్చిగా ప్రవర్తించి విధులు నిర్వహిస్తే ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రకృతి వనరులను సంరక్షించుకోవచ్చు ముఖ్యంగా వేసవికాలంలో అటవీశాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అడవులు కాలిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. అడవి సమీప గ్రామాలలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు కృషి చేయాలి. అలాగే అడవుల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలి. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి సంబంధిత శాఖలో అడవిని సంరక్షించు కొనేందుకు కొంతమందిని కాంట్రాక్టర్ ప్రతిపాదికను కూడా తీసుకోవడం జరుగుతుంది. రాజుకుంట, చింతలచిలక ఉత్తర బాగానే ఉన్న కొండలలో గత రెండు రోజుల నుంచి ఆదివారం రాత్రి కూడా అడవులు భారీగా దగ్ధమవుతున్నాయి అలాగే అదే కొండల్లో మంటలు కాలుతూ కాలుతూ ఎం.రాచపల్లి అడవుల్లోకి వ్యాపించాయి. కానీ అటవీ శాఖ సిబ్బంది వాటిని ఆర్పడానికి ప్రయత్నం చేశారో లేదో కానీ అవి మాత్రం శుక్రవారం, శనివారం, ఆదివారం కూడా దగ్ధమవుతున్నట్లు కనిపిస్తూ ఉన్నాయి. మండల అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రజలలో అవగాహన కల్పించడంతోపాటు కాలుతున్న ఆడవాళ్ళను నివారించవలసిన బాధ్యత వారి పైన ఉంటుంది ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అడవులు కాలిపోవడం వలన అనేక చిన్న చిన్న జీవులు కూడా దగ్ధమవుతూ ఉంటాయి. అనేక వృక్షాలు చనిపోతాయి కాబట్టి చర్యలు తక్షణమే తీసుకోవాలి కాబట్టి అడవులను దగ్ధం కాకుండా చూడవలసిన బాధ్యత అటవీ శాఖ అధికారుల పైన ఉంటుంది.

## తాళ్ళపాకలో పోలీసుల అవగాహన



రాజంపేట ఏఫ్రిల్ 19(మనం న్యూస్): జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాజంపేట ఎ.ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే పర్యవేక్షణ లో మన్నూరు పరిధిలోని గ్రామాలలో దొంగతనాల ను అరికట్టేందుకు, ప్రజలను అప్రమత్తం చేస్తూ మన్నూరు సి.ఐ లింగప్ప ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లపాక గ్రామం లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నూరు సి.ఐ లింగప్ప మాట్లాడుతూ ఇంటికి తాళాలు వేసి వెళ్ళేటపుడు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బంగారు, వెండి తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్ లలో భద్రపరచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. ఇతర ఊర్లకు వెళ్ళేటపుడు పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాలలో వెళ్ళేటపుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. చోరీల నిరోధానికి వీలయిన వారు ఇంటి వద్ద సి.సి కెమెరాలు అమర్చుకోవాలని మన్నూరు సి.ఐ లింగప్ప తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.


## సిమెంట్ లారీలో అగ్నిప్రమాదం

### తప్పిన ముప్పు



ముద్దనారు, ఏప్రిల్, 19, (మనం న్యూస్): ముద్దనూరు జమ్మలమడుగు ప్రధాన రహదారిలోని శివాలయం సమీపంలో ఆదివారం జమ్మలమడుగు దాల్మియా సిమెంట్ కర్మాగారం నుంచి కర్ణాటక రాష్ట్రానికి సిమెంటులోడుతో వెళుతున్న లారీ ఘాట్ రోడ్ నుంచి వస్తున్న సందర్భంలో లారీ ఇంజన్లో మంటలు చెలరేగడంతో డ్రైవర్ గమనించి రహదారి పక్కన ఆపి స్థానికుల సహాయంతో జమ్మలమడుగు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ఎగిసిపడుతున్న మంటలను అగ్గిమాపక సిబ్బంది చంద్రశేఖరప్ప, సిబ్బంది అదుపు చేశారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా లారీ ఇంజన్ భాగం పూర్తిగా కాలిపోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాలని ఫైర్ సిబ్బంది సూచించారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నారా లోకేష్‌కు శుభాకాంక్షలు :సుధీర్ కుమార్ రాజు



రైల్వేకోడూరు, ఏప్రిల్ 19 , మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డి.సుధీర్ కుమార్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశంపార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ నిర్మాణం మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. యువతకు ఆకర్షించే విధంగా చేపడుతున్న కార్యక్రమాలు పార్టీకి నూతన శక్తినిస్తాయని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునరుద్ధరణకు కృషి చేస్తున్న నాయకత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విజయానికి రైల్వే కోడూరునియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో తమ పూర్తిమద్దతుఉంటుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో దుష్ట పరిపాలన ఉన్నప్పుడు ధైర్యంగాముందడుగు వేసిననాయకుడు లోకేష్ అని కొనియాడారు.యువ గళం పాదయాత్రలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రం బాగుకోసం ఎక్కడ వెనుకడుగు వేయలేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కోసంఎన్నో కీలక సంస్కరణకు నారా లోకేష్ శ్రీకారంచుట్టాడని కొనియాడారు. ఇన్సూరెన్స్ పాలసీ పార్టీకార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కోటి మంది సభ్యులకు పార్టీ బలోపేతం చేయుట లో లోకేష్ క్రెడిట్ దక్కుతుందని తెలిపారు. పార్టీ కోసంకష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రం ప్రజల అభివృద్ధి కోసంఅహర్నిశలు పరితపిస్తున్నారని ఆయన తెలిపారు. విద్యామంత్రిగాను డీఎస్సీ నిర్వహించి 16,000 మందికి ఉపాధ్యాయులకు ఉపాధి కల్పించారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఎన్నో పలు కంపెనీల అధినేతలతో మాట్లాడి రాష్ట్రంలో ఏర్పడే దానికి కృషి చేస్తున్నారని కొనియాడారు దీనితో చాలావరకు యువత నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన తెలిపారు.

## సీసీ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి



రైల్వే కోడూరు, ఏప్రిల్ 19, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట మండలం కొత్తపేట పంచాయతీ వేల్పులు వారి పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూలి గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, దైనందిన జీవితంలో సౌలభ్యం కలుగుతుందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కొత్తపేట రాచపల్లిలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరిక

పుల్లంపేట ఏప్రిల్ 19 మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం కొల్లంపేట మండలం లో కొత్తపేట పంచాయితీ రాచపల్లి గ్రామంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి పుల్లంపేట టిడిపి మండల అధ్యక్షుడు కె చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో 120 కుటుంబాలు ఏకగ్రీవంగా గ్రామ పెద్దలు రెడ్డి చర్ల లక్ష్మణ రాజు ద్వారా టిడిపి పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాచపల్లి గ్రామము అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని అందుకే ప్రస్తుతము 50 లక్షలు వ్యయంతో నూతన సిమెంట్ రోడ్లు నిర్మాణం నాకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని గ్రామానికి కావలసిన త్రాగునీరు మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. గ్రామ పెద్దలు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు రూపానంద రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య, నాయుడు మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమనాయుడు ,ఆరే సుధాకర్, నాయుడు జనరల్ సెక్రెటరీ పూరి జగదీశ్, రెడ్డి ట్రస్టర్ ఇంచార్జ్ చుండు ఈశ్వర్, నాయుడు ఆదినారాయణ రెడ్డి ,శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి సురేంద్ర రెడ్డి ,చవన అంజి, జీకే సుబ్బారెడ్డి అనపాల చంద్ర ,మొలకల వెంకటేష్, నారాయణ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

### దళిత వ్యక్తిని అక్రమంగా నిర్బంధించారని ఆపోహతో




ముద్దనూరు, ఏప్రిల్, 19, (మనం న్యూస్): స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దళిత యువకుడ్ని పోలీ సులు అక్రమంగా నిర్బంధించారన్న అపోహతో కుటుంబ సభ్యులు, దళిత నాయకులు పోలీస్ స్టేషను ముట్టడించే ప్రయత్నం చేశారు. సిఐ నగేష్ బాబు వివరణ మేరకు మండల రౌడీషీటర్లకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కౌన్సిలింగ్ నిర్వహించగా శివకుమార్ అనే యువకుడు రౌడీ షీట్ కౌన్సిలింగ్ కు గైహాజరు కావడంతో అతని పోలీస్ స్టేషన్ కు పిలిపించి రౌడీషీట్ ఉన్నప్పుడు పోలీసులకు సహకరించాలని, చట్ట పరిధిలోనే నడుచుకోవాలని పోలీసులకు సహకరించు కుంటే కఠిన చర్యలు ఉంటాయని సూచించి కుటుంబ సభ్యుల హామీ మేరకు పంపించినట్లు సీఐ పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా చట్టానికి అతిక్రమించి నడుచు కుంటే అటువంటి వారిపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.